జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

## ఖమ్మం

ఆదివారం | 28 | డిసెంబర్ | 2025 | పేజీలు : 4





- 12 వేల 500 కోట్లతో వ్యవసాయానికి నాణ్యమైన ఉచిత విద్యుత్ సరఫరా
- 8 వేల 600 కోట్లతో మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం
- నేలకొండపల్లి మండలం అనంత సాగర్ లో ఏర్పాటు చేసిన 33/11 కె వి సబ్ స్టేషన్ ను ప్రారంభించి, కామాంచికల్ సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన డిప్యూటీ సిఎం., మంత్రి పొంగులేటి




# ప్రతి పైసా ప్రజల అభివృద్ధి కోసమే ఖర్చు చేస్తున్నాం...

## డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** స్థానిక ప్రజా ప్రభుత్వం ప్రతి పైసా రాష్ట్రం లోని ప్రజల సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలకే ఖర్చు చేస్తుందని డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు తెలిపారు.రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి వర్యులు భట్టి విక్రమార్క మల్లు, మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఎన్.పీ.డి.సి.ఎల్ సీఎండి వరుణ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి లతో కలిసి నేలకొండపల్లి మండలంలో పర్యటించి అనంతనగర్ లో ఏర్పాటు చేసిన 33/11 కె వి సబ్ స్టేషన్ ను ప్రారంభించి, కామాంచికల్ సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ విద్యుత్ సరఫరాలో అంతరాయాలు, లో వోల్టేజ్ సమస్యలు రాకుండా, వ్యవసాయ అవసరాలు, ప్రజల గృహ అవసరాలకు ఇబ్బందులు రాకుండా ఉండాలని స్థానిక ప్రజా ప్రతినిధి మంత్రి వర్యులు సబ్ స్టేషన్ ఏర్పాటు చేయాలని తమ దృష్టికి తీసుకొని వస్తే వెంటనే మంజూరు చేసి అతి తక్కువ

మిగతా 2 లో...

# అభివృద్ధి పనులలో వేగం పెంచి అజయ్ తండాను మండలంలో ఆదర్శంగా తీర్చిదిద్దాలి...



## రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి

- పాలన కేంద్ర బిందువుగా పంచాయతీ కార్యాలయం
- నేలకొండపల్లి మండలం అజయ్ తండాలో నిర్మించిన జి.పి. భవనాన్ని ప్రారంభించిన మంత్రి పొంగులేటి

**పాలేరు ఆర్.సి.డిసెంబర్27 ప్రజా జ్యోతి:** అభివృద్ధి పనులలో వేగం పెంచి అజయ్ తండాను మండలంలో ఆదర్శంగా తీర్చిదిద్దాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి శనివారం నేలకొండపల్లి మండలం అజయ్ తండాలో 20 లక్షల రూపాయలతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ అజయ్ తండా గ్రామం అభివృద్ధిలో

మిగతా 2 లో...

# మిలిటెంట్ పోరాటాలకు పిలుపు

- శ్రామిక విభజనను వ్యతిరేకిద్దాం
- సీఐటీయూకు అనేక సవాళ్లు
- 2026 కార్మిక సంఘాలకు కీలక ఏడాది
- ఫిబ్రవరి 12న దేశ వ్యాప్త సాధారణ సమ్మె సీఐటీయూ

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** ఖమ్మం జిల్లా కార్యాలయ భవన ప్రారంభోత్సవంలో సంఘం జా తీయ ఉపాధ్యక్షులు ఏకే పద్మనాభన్. జాతీయ కోశాధికారి సాయిబాబు, వ్యవసా య కార్మిక సంఘం అఖిల భారత ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ ఖమ్మంలో కార్మికుల భారీ ర్యాలీ మిలిటెంట్ పోరాటాలకు కార్మికులు సమాయత్తం కావాలని సీఐటీయూ జ జాతీయ ఉపాధ్యక్షులు, మాజీ ఎంపీ ఏకే పద్మనాభన్ పిలుపునిచ్చారు. 2026 ఏడే ది శ్రామికలోకానికి కీలక సంవత్సరం అవుతుందన్నారు. మోడీ ప్రభుత్వ శ్రామి క వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సాధారణ సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఖమ్మంలో నూతనంగా నిర్మించిన సీఐటీయూ జిల్లా కార్యాలయం (బీటీ రణదివే) భవనాన్ని పద్మనాభన్ శనివారం ప్రే — రంభించారు. అంతకుముందు ఖమ్మం పెవిలియర్గ్రౌండ్ నుంచి గట్టయ్యసెంట ర్ లోని భవనం వరకు నిర్వహించిన ర్యాలీలో సీఐటీయూ జాతీయ కోశాధికారి ఎం.సాయిబాబు, అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బి.వెంకట్, సీఐటీయూ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చుక్కా రాములు, ఎ —లడుగు భాస్కర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.వీరయ్య తదితరులతో కలిసి పాల్గొన్నా రు. యూనియన్ జెండాను సీనియర్ నాయకులు పి.రాజారావు ఆవిష్కరించిన అనంతరం భవనాన్ని పద్మనాభన్ ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు.వర్గపోరాటాల్లో సీఐటీయూ పాత్ర భిన్నం బీటీ రణదివే పేరుతో ఉన్న స్మారక భవనాన్ని ప్రారంభించే అవకాశం రావటాన్ని గౌరవంగా భావిస్తున్నానని అన్నారు. అందుకు ఖమ్మం జిల్లా సీఐటీయూ కమిటీ కి కృతజ్ఞతలు తెలుపుతున్నానని ప్రకటించారు. సీటు అన్ని ట్రేడ్ యూనియన్ల వ ంటిది కాదన్నారు. వర్గపోరాటాలు నిర్వహించటంలో దీని పాత్ర భిన్నమైనదని, స వాళ్లతో కూడుకున్నడి అన్నారు. ఇది ఎప్పుడూ వర్ణసంకరణ విధానాలకు పాల్పడలేదని తెలిపారు. అనేక సవాళ్లను 1974 ఎమర్జెన్సీ సమయంలో, పీవీ నర్సింహా రావు ప్రవేశపెట్టిన సంస్కరణల సమయం. నయా ఉదారవాద ఆర్థిక విధానాల సమయంలో సీఐటీయూ అనేక సవాళ్లు ఎదుర్కొందన్నారు. అయినా ఇటు కార్మి కుల కోసం. అటు కర్షకుల కోసం సంయుక్త కార్మిక మంచ్ అనే పేరుతో పోరాటాలు నిర్వహిస్తూ వస్తోందన్నారు. 31 డిసెంబర్న విశాఖపట్నంలో జరిగే సీఐటీయూ ఆలిండియా మహాసభలో ఫిబ్రవరి 12న దేశం యావత్తు సాధారణ సమ్మె లో పాల్గొనాలని పిలుపునిస్తామని ప్రకటించారు.మోడీకి వ్యతిరేకంగా జరిగే ఈ సమ్మె పిలుపు సంబంధించి చాలా ఎక్కువ సంఖ్యలో



మిగతా 2 లో...

# అప్పుల అగాధంలోనూ అభివృద్ధి ఆగదు: మంత్రి పొంగులేటి

- డిప్యూటీ సీఎం భట్టితో కలిసి అనంతనగర్‌లో రూ. 2.25 కోట్లతో విద్యుత్ సబ్ స్టేషన్ ప్రారంభం.
- మరో సబ్ స్టేషన్ కు శంకుస్థాపన







**పాలేరు ఆర్.సి.డిసెంబర్ 27 ప్రజా జ్యోతి :**గత పాలకులు రాష్ట్రాన్ని రూ. 8.19 లక్షల కోట్ల అప్పుల ఊబిలోకి నెట్టినా. పేదవాడి సంక్షేమం కోసం ఇచ్చిన ప్రతి మాటను ఈ ప్రజా ప్రభుత్వం నిలబెట్టుకుంటుంది అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. శనివారం ఆయన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతో కలిసి నేలకొండపల్లి మండలంలో పర్యటించారు.

**విద్యుత్ వెలుగులు. కొత్త సబ్ స్టేషన్లు**

కోనాయిగూడెం పంచాయతీ పరిధిలోని అనంతనగర్‌లో రూ. 2.25 కోట్ల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించిన 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్‌ను మంత్రులు ప్రారంభించారు. అదే వేదికపై ఖమ్మం రూరల్ మండలం కామంచికల్ గ్రామంలో రూ. 1.75 కోట్లతో నిర్మించనున్న మరో సబ్ స్టేషన్‌కు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ విద్యుత్ రంగంలో మౌలిక వసతులు మెరుగుపరుస్తూ రైతులకు, గృహ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందిస్తామన్నారు.

**ఏప్రిల్ లో రెండో విడత**

సొంతింటి కల నెరవేర్చేందుకు రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే మొదటి విడత ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ చేపట్టామని మంత్రి గుర్తుచేశారు. "వచ్చే ఏప్రిల్ నెలలో ప్రతి నియోజకవర్గానికి రెండో విడత ఇళ్లను తప్పనిసరిగా మంజూరు చేస్తాం. మాట తప్పే ప్రసక్తే లేదు" అని ఆయన భరోసా ఇచ్చారు. ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో 75% సర్పంచులు ఈ ప్రభుత్వానికి మద్దతు తెలపడం తమ బాధ్యతను మరింత పెంచిందన్నారు.

**నిరంతరాయంగా సంక్షేమ పథకాలు**

మహాలక్ష్మి కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్నబియ్యం పంపిణీ వంటి పథకాలు నిరంతరాయంగా అందుతాయని మంత్రి వివరించారు. విద్యార్థుల పట్ల మమకారంతో కాస్మెటిక్ ఛార్జీలను 200%, డైట్ ఛార్జీలను 40% పెంచినట్లు తెలిపారు. అనంతరం 55 మంది కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. అజయ్ తండాలో రూ. 20 లక్షలతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, రాయల నాగేశ్వరరావు, బాలసాని లక్ష్మి నారాయణ, మద్దినేని బేబీ స్వర్ణ కుమారి, స్థానిక ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



## మద్యం దుకాణాలను తనిఖీ చేసిన ఎక్సైజ్ ఎస్ఐ సిబ్బంది

- బెల్ట్ షాపు లో మద్యం పట్టివేత కేసు నమోదు.
- ఎక్సైజ్ ఎస్సై డి, వసంత.



**కారేపల్లి, డిసెంబర్ 27, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లిలో గల మద్యం దుకాణాలను సింగరేణి ఎక్సైజ్ ఎస్సై బి. వసంత శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ సాధారణంగా మద్యం దుకాణాలలో క్రయవిక్రయాలతో పాటు మద్యం శాంపిల్స్ను పరిశీలించడం జరిగిందన్నారు. అయితే గ్రామాల్లోని బెల్ట్ షాపులో తనిఖీల్లో భాగంగా సింగరేణి మండల పరిధిలోని భాగ్యనగర్ తండా గ్రామ పంచాయితీ పరిధిలో అక్రమంగా నిల్వ ఉంచిన కొన్ని మద్యం సీసాలను కనుగొన్నామని దీనిపై విచారణ నిర్వహించి సంబంధిత బాధ్యులపై కేసు నమోదు చేయనున్నట్టు తెలిపారు. మద్యం దుకాణాలలో నిబంధనలకు అనుగుణంగానే విక్రయాలు జరపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సిబ్బంది తదితరు పాల్గొన్నారు.

## మండల ప్రజలు ఆధార్ సెంటర్ ను సద్వినిగం చేసుకోవాలి

- సర్పంచ్ మేదర టోనీ.



**కారేపల్లి, డిసెంబర్ 27, ప్రజా జ్యోతి :** సింగరేణి మండల పరిధిలోని ప్రజలు మండల కేంద్రమైన కారేపల్లి లో నిర్వహించు ఆధార్ సెంటర్ ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సింగరేణి గ్రామ సర్పంచ్ మేదర టోనీ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ప్రకారం ఈనెల 29వ తారీకు నుంచి 31 వ తారీకు వరకు ( సోమ, మంగళ, బుధ వారాలలో) ఆధార్ క్యాంపు పోస్టల్ సూపరింటెండెంట్ వారి ఆధ్వర్యంలో సింగరేణి గ్రామ పంచాయతీ కార్యాలయం లో నిర్వహిస్తున్నారు. ఇందులో కొత్త ఆధార్ కార్డు తీసుకోవటం, ఫోన్ నెంబర్ మార్చుకోవటం, పేరు మార్చుకోవటం, అడ్రస్ మార్చుకోవటం, రాష్ట్రం పేరు కూడా మార్చుకునే అవకాశమున్నందున మండల పరిధిలోని సమస్త ప్రజానీకం ఈ మూ డు రోజులు ఆధార్ క్యాంపు ను వినియోగించుకోగలరని ఆయన తెలిపారు.

## క్రైస్తవులకు క్రిస్మస్ విందు ఏర్పాటు చేసిన ప్రభుత్వం



**వేంసూరు డిసెంబర్ 27 ప్రజాజ్యోతి** మండలంలో మర్లపాడు గ్రామంలో యస్ సి కాలనీ చర్చ్ నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో క్రిస్మస్ సందర్భంగా వేంసూరు మండల క్రైస్తవులకు ప్రేమ విందు ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమం లో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, వేంసూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాసర చంద్రశేఖర్ రెడ్డి, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పుచ్చకాయల సోమిరెడ్డి, వేంసూరు మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు మండలంలో పాస్టర్ లు క్రైస్తవులు తదితరులు పాల్గొన్నారు.

## లింగారంతండాలో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు






**పాలేరు ఆర్.సి.డిసెంబర్27 ప్రజా జ్యోతి:**కూసుమంచి మండలం, లింగారం తండా గ్రామపంచాయతీ గ్రామ సర్పంచ్ బానోతు పుష్ప రవి ఆధ్వర్యంలో ము మ్మరంగా పారిశుధ్య పనులు జరుగుతున్నాయి. గ్రామ శివారు గన్యాతండా నుంచి గట్టుసింగారం వెళ్ళే రోడ్డుకు ఇరువైపులా పిచ్చి మొక్కలను, రోడ్డు సైడ్ పారిశుధ్య పనులను శనివారం ముమ్మరంగా నిర్వహించారు. పంచాయతీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామి మేరకు అభివృద్ధి పనులు చేపట్టామని, పారిశుధ్య రహిత తండాగా మా పంచాయతీని తీర్చిదిద్దుతామని సర్పంచ్ బానోతు పుష్ప–రవి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వేణు, గ్రామ నాయకులు పెద్దలు లచ్చు, బిచ్చ, వీరన్న,రామారావు, మహేందర్, రాంబాబు, నితిన్, లాలు, కోటీయ్య, శ్రీను, రామచంద్రు,తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన అప్పాయిగూడెం సర్పంచ్ దండు ప్రవీణ్.

- కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్.



**కారేపల్లి, డిసెంబర్27, ప్రజా జ్యోతి:**తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న సంక్షేమ పథకాలతోనే ప్రజలు ఆకర్షితులై వేరువేరు పార్టీలకు చెందిన వారు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని వైరా శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ అన్నారు. సింగరేణి మండల పరిధిలోని అప్పాయిగూడెంలో ఇటీవల గ్రామపంచాయతీ ఎన్నికలలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించిన స్థానిక సర్పంచ్ దండు ప్రవీణ్, ఉపసర్పంచ్ ఎట్టి సంధ్యారాణి శనివారం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకురాలు పగడాల మంజుల ఆధ్వర్యంలో వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ సమక్షంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే సర్పంచ్ దండు ప్రవీణ్,ఉప సర్పంచ్ ఎట్టి సంధ్యారాణికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతనంగా విజయం సాధించిన సర్పంచులు గ్రామ అభివృద్ధికి పాటుపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గుగులోతు లచ్చిరాం,భూక్య కస్నా, వాంకుడోత్ హర్జా,కుంజా వెంకటేశ్వర్లు,ఈసం భద్రం,పాల్తీయా శివాజీ,కన్నం శ్రీను,చిన్న తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు



**మధిర ప్రజా జ్యోతి :** ఎర్రుపాలెం మండలం మరియు మధిర మార్కెట్ యార్డ్ పరిధిలో మెప్మా మరియు పిఏసిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రాలను ఈరోజు సాయంత్రం పరిశీలించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు అనంతరం ఆయన అక్కడ ఉన్న రైతులతో మాట్లాడారు రైతులు ఆయా కొనుగోళ్ళ కేంద్రాలలో కాటాలు,ఎగుమతులు విషయం లో కొద్దిగా జాప్యం జరుగుతుందని తెలిపారు వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి ఇబ్బంది లేకుండా చూస్తామని రైతులకు హామీ ఇచ్చారు చెప్పారు.

## టీవీఎం ఉన్నత పాఠశాలలో ఘనంగా ప్రారంభమైన మాథ్స్ టాలెంట్ టెస్ట్

- ప్రశ్న పత్రాన్ని ఆవిష్కరించిన జిల్లా ప్లానింగ్ కోఆర్డినేటర్ చుంచు రామకృష్ణ, మండల విద్యాశాఖ అధికారి వై ప్రభాకర్



**మధిర ప్రజా జ్యోతి :** మధిర మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల విద్యార్థులకు తెలంగాణ మాథ్స్ ఫోరం ఆధ్వర్యంలో మధిర టీవీఎం ఉన్నత పాఠశాల నందు శనివారం రెండు గంటలకు జిల్లా ప్లానింగ్ కోఆర్డినేటర్ చుంచు రామకృష్ణ, మండల విద్యాశాఖ అధికారి వై ప్రభాకర్ల చేతుల మీదుగా ప్రారంభించడం జరిగిందని టాలెంట్ టెస్ట్ కన్వీనర్ పఠాన్ అహ్మద్ ఖాన్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలోని తెలుగు మీడియం ఇంగ్లీష్ మీడియంలలో మొదటి స్థానం మూడు స్థానాలు సాధించిన విద్యార్థులను జిల్లాకు పంపడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా గురుకుల పాఠశాలలో సాధించిన విద్యార్థులను డిసెంబర్ 30న జిల్లా స్థాయిలో జరిగే పోటీలకు పంపడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల సీనియర్ గణిత ఉపాధ్యాయులు బుసా కోటేశ్వరరావు, టిఎంఎఫ్ మధిర మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చాంద్ పాషా కిషోర్ మధిర మండల ప్రభుత్వ పాఠశాలల గణిత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కృష్ణయ్యకు నివాళులర్పించిన అన్నారుగూడెం ఉపసర్పంచ్ కొమ్మినేని వెంకటేశ్వర్లు(కేవీ)

**తల్లాడ, డిసెంబర్ 27 (ప్రజా జ్యోతి న్యూస్):** తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ నాయకులు గోగుల రాఘవ తండ్రి కృష్ణయ్య ఇటీవల మృతి చెందారు. ఆయన దశదినకర్మ శనివారం గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అన్నారుగూడెం ఉప సర్పంచ్ కొమ్మినేని వెంకటేశ్వర్లు హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేశారు. నివాళులర్పించిన వారిలో నాయకులు పొన్నం కృష్ణయ్య, జర్నలిస్టు గొడ్ల బాబురావు, గోగుల లక్ష్మయ్య, వేముల కాశయ్య తదితరులు ఉన్నారు.



# మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పేరు మార్పుపై మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో నేడు నిరసన కార్యక్రమం

- ఎర్రుపాలెం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి :** యూపీఏ హయాంలో ఆనాటి ప్రధాని మన్మోహన్ సింగ్ పేద బడుగు బలహీన వర్గాల కోసం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టింది.కానీ బీజేపీ ప్రభుత్వం ఆ చట్టాన్ని గాంధీ పేరును లేకుండా రద్దు చేయడానికి ఒక బిల్లును లోక్ సభలో ఆమోదించడం ద్వారా బీజేపీ ప్రభుత్వం ఒక ఆందోళనకరమైన మరియు ఉద్దేశపూర్వక చర్య తీసుకుంది. ఇది ఒక సాధారణ శాసన ప్రక్రియ కాదు. ఇది ఒక చారిత్రాత్మక, హక్కుల ఆధారిత ప్రజా చట్టాన్ని బలహీనపరచడానికి మరియు భారతదేశపు అత్యంత గుర్తింపు పొందిన సంక్షేమ చట్టం నుండి మహాత్మా గాంధీ పేరును, విలువలను తొలగించడానికి ఒక పథకం ప్రకారం వేసిన రాజకీయ ఎత్తుగడ దీనిపై కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరిగింది అందులో భాగంగా నేడు మండల కేంద్రం లోని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరుగుతుంది. కావున ఈ కార్యక్రమానికి మండలంలోని నూతన ప్రజా ప్రతినిధులు,వార్డు మెంబర్లు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు,గ్రామ నాయకులు, మహిళా,యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని సుధాకర్ రెడ్డి కోరారు.

## దశదినకర్మలో పాల్గొన్న మండల కాంగ్రెస్ నాయకులు



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** మండల పరిధిలోని కండ్రిక గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు సామునూరి కృష్ణార్జున రాజు తల్లి స్వాతంత్ర్య సమరయోధురాలు సామునూరి సుశీలమ్మ దశదినకర్మలో పాల్గొన్న ఎరుపాలెం మండలం కాంగ్రెస్ నాయకులు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు కాంగ్రెస్ సీనియర్ నాయకులు అయిలూరు వెంకటేశ్వర్ రెడ్డి చావా రామకృష్ణ నూతన సర్పంచుల బొగ్గుల గోవర్ధన్ రెడ్డి ముక్కెర రామకృష్ణారెడ్డి స్టాలిన్ అనుమోలు కృష్ణారావు మూల్పూరి శ్రీనివాసరావు రాజు షేక్ బాషా కూరపాటి రమేష్ ఇనపనూరి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ కాంగ్రెస్ పార్టీ 140 వ్యవస్థాపక దినోత్సవం వేడుకలు

- జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** నేడు ఉదయం 11.00 గంటలకు జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జాతీయ కాంగ్రెస్ పార్టీ 140 వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు కలవు శ్రేణులు అందరు విచ్చేసి కార్యక్రమమును జయప్రదం చేయగలరని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ఒక పత్రిక ప్రకటనలో తెలియజేశారు, అదే విధంగా బ్లాక్,మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు జాతీయ కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపక దినోత్సవమును పురస్కరించు కొని,కాంగ్రెస్ పార్టీ జెండాను అన్ని మండలాల్లో, గ్రామ గ్రామాన ఎగురవేసి ఘనంగా వేడుకలు నిర్వహించాలని కోరారు.ఏ ఐ సి సి ఆదేశానుసారం,టి పి సి సి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పిలుపు మేరకు బ్లాక్ ,మండల,పట్టణ అధ్యక్షులకు మనవి,మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం లో గాంధీ పేరును తొలగించి, ఉపాధి హామీ పథకం మార్పులు చేసినందులకు నిరసనగా నేడు మధ్యాహ్నం 02.00 గంటలకు మండల కేంద్రాలలో గాంధీ విగ్రహాల దగ్గర,గ్రామ గ్రామాన గాంధీ విగ్రహాల దగ్గర నిరసన తెలియజేయగలరని పత్రికా ప్రకటనలో తెలియజేశారు.

## బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జెర్రిపోతుల సత్యనారాయణ నివాసంలో తేనీటికి విందుకు హాజరైన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



**పాలేరు ఆర్.సి.డిసెంబర్27 ప్రజా జ్యోతి:** నేలకొండపల్లి మండల కేంద్రంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జెర్రిపోతుల సత్యనారాయణ, రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజని నివాసంలో ఏర్పాటు చేసిన తినేటి విందుకు తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క హాజరైయ్యారు.ఈ సందర్భంగా వారు ఏర్పాటు చేసిన తేనీటి విందుని ఆయన స్వీకరించారు. అనంతరం సత్యనారాయణ కుటుంబ సభ్యులు భట్టి విక్రమార్క ను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు నూతి సత్యనారాయణ, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ముళ్ళపొదల తొలగింపు



**పాలేరు ఆర్.సి డిసెంబర్27 ప్రజా జ్యోతి:** కూసుమంచి మండలం లింగారంతండా గ్రామ శివారు గన్యాతండ నుండి గట్టుసింగారం గ్రామానికి రోడ్డుకు రెండు వైపులా విస్తరించిన ముళ్లపొదలు వాహన దారులకు, వీధి లైట్లు అమార్చడానికి శాపంగా మారింది. ముఖ్యంగా రాత్రి వేళల్లో గన్యాతండ నుండి గట్టుసింగారం గ్రామానికి నడుచుకుంటూ ద్విచక్ర వాహనాలు, ఆటోలలో ప్రయాణించేటప్పుడు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ పరిస్థితిని గమనించిన లింగారంతండా గ్రామ సర్పంచిగా ఎన్నికైన బాణోత్ పుష్ప రవి ముందుకు వచ్చారు. ఈ రహదారిపై రెండు వైపులా పెరిగిపోయిన ముళ్లపొదలను తొలగించేందుకు చర్యలు చేపట్టారు. జేసిబి ద్వారా రహదారికి ఇరువైపులా ఉన్న పొదలను తొలగిస్తూ దారిని పూర్తిగా క్లియర్ చేశారు. ఈ చర్యతో రోడ్డుపై స్పష్టత పెరిగి, ఎదురెదురుగా వచ్చే వాహనాలు సులభంగా కనిపించే పరిస్థితి ఏర్పడింది. ముఖ్యంగా రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించడంతో స్తంబాలకు వీధి లైట్లు అమర్చేందుకు వీలు కలిగింది. దీంతో వీది లైట్లు కూడా షాట్ కాకుండా ఎక్కువ కాలం పనిచేసే అవకాశం కలిగింది. ఈ రోడ్డు వెంట ముళ్లపొదలు తొలగిపోవడం వల్ల దోమల బెడద కూడా ఉండదని సర్పంచ్ పుష్ప రవి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వేణు,పంచాయతి కార్యదర్శి,గ్రామపెద్దలు లచ్చు, బిచ్చు, వీరన్న, రామారావు, మహేందర్, రాంబాబు, నితిన్, లాలు, కోట్యా, శ్రీను, రాంచంద్రు, తదితరులు పాల్గొన్నారు.